andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.6 ; కనిష్ఠం 24.5

నిర్మల్ జిల్లా వార్తలు



శనివారం 14 సెప్టెంబరు 2024

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 13 : నిర్మల్ పట్టణంలోని 11 కేవీఫీడర్ 1 పరిధిలో మర మ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో ఉదయం 7:30 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. పాత బస్టాండ్, అశోక్ టాకీస్, చింతకుంటవాడ, పింజారి గుట్ట, బస్టాండ్ ప్రాంతాల్లో ఈ ప్రభావం ఉంటుందన్నారు. నటరాజ్‌నగర్ ఫీడర్ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉద యం 10 నుంచి మధ్యాహ్నాం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. గొల్లపేట, ఇందిరానగర్, శాస్త్రినగర్, ఏఎన్‌రెడ్డి కాలనీ ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

ముందుకు కదలని కాళేశ్వరం

(27,28వ ప్యాకేజీ కాలువలు)



కుంటాల సమీపంలో కూలిపోయిన నిర్మాణంలో ఉన్న కాలువ (ఫైల్)

- నిధుల కొరతతో పూర్తికాని ప్యాకేజీ నంబర్ 27,28 హైలెవల్ కాలువల పనులు
- నెరవేరని లక్ష ఎకరాల ఆయకట్టు సాగునీటి లక్ష్యం
- 14 ఏళ్ల నుంచి తప్పని ఎదురీత
- కొత్త సర్కారు పైనే జిల్లా రైతుల ఆశలు

నిర్మల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో లక్ష ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో 2009 సంవత్సరం చేపట్టిన కాలేశ్వరం ప్యాకేజీనంబర్ 27,28 హైలెవల్ కాలువల నిర్మాణాల పనులు ఇప్ప టికి పూర్తి కాకపోవడంతో ఆశించిన లక్ష్యం నీరుగారిపోతుందన్న ఆరోపణలున్నాయి. అయితే కాళేశ్వరం హైలెవల్ కాలువల పను లకు సంబంధించి క్రెడిట్ అంతా తమకే దక్కాలన్న ఆశతో అప్పట్లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆగమేఘాల మీద ఇక్కడ ప్రారంభోత్సవం సైతం చేశారు. అయితే పనులు పూర్తికాకుండానే ప్రారం భోత్సవం ఎలా చేస్తారంటూ అప్పట్లో డీసీసీ అధ్య క్షులు శ్రీహరిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుండంపల్లి గ్రామం వద్ద అప్పటి మంత్రి కేటీఆర్‌ను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం కూడా నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నేతలు అడ్డుకున్న కేటీఆర్ మాత్రం పూర్తికాని పథకానికి ప్రారంభోత్సవం చేసి వెనుదిరిగారు. అప్పటి నుంచి నయా పైసా మంజూరు చేయకపోవడంతో పనులన్నీ ఎక్కడికక్కడే అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా నిర్మల్ నియోజకవర్గంలో 50వేలు, ముథోల్ నియోజకవర్గంలో మరో 50వేలు క లిపి మొత్తం లక్షరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం తో చేపట్టిన ఈ రెండు హైలెవల్ కాలువలు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిపై ఆధారపడి నిర్మిస్తున్నారు. దాదాపు రూ.1200 కోట్ల వ్యయంతో రెండు కాలువలను నిర్మించేందుకు అప్పట్లో ఈ ప్రతిపాదనలు రూపొందించారు. మొదట ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన ఈ రెండు కాలువల నిర్మాణాలను ఆ తరు వాత కాలేశ్వరం ప్రాజెక్టు పరిధిలోకి చేర్చారు. 27వ నంబర్ ప్యాకేజీ హైలెవల్ కెనాల్ నిర్మాణం కోసం రూ.714 కోట్లను అలాగే 28వ నెంబర్ ప్యాకేజీ హైలేవల్ కెనాల్ నిర్మాణం కోసం రూ.486.67కోట్ల రూపాయలను అప్పట్లో ప్ర భుత్వం మంజూరు చేసింది. కాగా 27వ నంబర్ ప్యాకేజీ హైలెవల్ కాలువల నిర్మాణ పనులు మొదటి నుంచి వివాదాస్పదమయ్యాయి. సంబంధిత కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకపోవడం అలాగే భూసేకరణ విషయంలో పరిహారం సకాలంలో అందించకపోవడం, కొత్తగా భూసేకరణకు రైతులు నిరాకరిం చడం లాంటి సమస్యలు ఈ కాలువ పనులపై ప్రభావం చూపాయి. అయితే నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయకపోవడంతో అలాగే భూసేకరణకు సంబంధించిన పరిహారం డబ్బులను రైతులకు అందించక పోవడంతో నిర్మాణ పనులన్నీ అర్థాంతరంగా నిలిచిపోయాయి. చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ సైతం ఇక పనులు చేయలేమంటూ చేతులేత్తేశారు. జిల్లాకు చెందిన అప్పటి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ ఉ న్నతాధికారులు సైతం సదరు మొదటి కాంట్రాక్టర్‌ను ఒప్పించేందుకు చేసిన ప్రయత్నా లన్నీ విఫలమయ్యాయి. తన యంత్ర సామాగ్రినంతా కాం ట్రాక్టర్ తర లించుకువెళ్ళారు. దీంతో అప్పటి ప్రభుత్వం మరో కాంట్రాక్టర్‌ను నియమిం చింది. పూర్తిగా ఎత్తిపోథల పద్దతిలో ఎస్సారెస్పీ నుంచి ఈ కాలువలకు నీరు అందించాలని తలపెట్టారు. దీని కోసం గానూ ఇప్పటికే గుండంపెల్లి, దిలావర్‌పూర్‌ల వద్ద పంప్‌హౌజ్‌లను సైతం నిర్మించారు. అలాగే కొంత మేరకు కాలువలను సైతం నిర్మించారు. దీని కోసం గానూ మొత్తం రూ.444.42 కోట్ల రూపాయలను వ్యయం చేశారు. అయితే బిల్లులు సకా లంలో చెల్లించకపోవడం సమస్యగా మారడంతో దాదాపు మూడు నాలుగే ళ్ల క్రితమే కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు. దీంతో ఇటీవలే మళ్లీ రూ.298.51 కోట్ల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా పను లను మరో కాంట్రాక్టర్‌కు అప్పగించారు. 2024 వరకు ఈ కాలువ పనుల న్నింటినీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే ముథోల్ నియోజకవర్గానికి సంబంధించి ప్యాకేజీ నంబర్ 28 హైలెవల్ కాలువ పనులు సైతం స్తంభి ంచిపోయాయి. ప్రభుత్వం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయకపో తుండడమే ఈ రెండు కాలువల నిర్మాణాలకు ఆటంకంగా మారుతుం దన్న విమర్శలున్నాయి.



దిలావర్‌పూర్‌లో అసంపూర్తిగా ఉన్న ప్యాకేజీ నంబర్ 28 నిర్మాణ పనులు

ఆగమేఘాల మీద ప్రారంభించిన కేటీఆర్

కాగా హైలెవల్ కాలువల పనులు పూర్తి కాకున్నప్పటికీ అప్పటి మంత్రి కేటీఆర్ రాజకీయ లబ్ది కోసం ఆగమేఘాల మీద ఇక్కడ ప్రారంభోత్సవం చేయడం వివాదాస్పదమైంది. మంత్రి ప్రారంభ కార్యక్రమాన్ని డీసీసీ అధ్య క్షులు శ్రీహరిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నప్ప టికీ ఆయన వీరి ఆందోళనలను బేఖాతరు చేసి ప్రారంభం అయ్యిందని పించారు. అయితే అప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం నయాపైసా కూడా మంజూరు చేయలేదు. దీంతో పనులన్నీ ఎక్కడిక్కడే నిలిచిపో యాయి.

కొత్త ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

27వ నంబర్ హైలెవల్ కాలువలకు సంబంధించిన మిగిలిన పనులన్నీ గత ప్రభుత్వం మరో కాంట్రాక్టర్‌కు అప్పగించింది. దీని కోసం గానూ రూ.298.51కోట్ల రూపాయలను తాజాగా మంజూరు చేయడమే కాకుండా రాబోయే 2024 సంవత్సరంలోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే 300 ఎకరాల భూమిని అదనంగా సేకరించనున్నారు. దీని కోసం ఇప్పటికే నోటిఫికేషన్‌ను కూడా జారీ చేశా రు. మేడిపెల్లి, బోరిగాం, చించోలి(బి), నర్సాపూర్(జి) గ్రామాలలో ఈ భూ సేకరణ చేపట్టారు. అలాగే సోన్ మండలంలోని కడ్తాల్ వద్ద మరో పంప్ హౌజ్‌ను కూడా నిర్మించనున్నారు. కడ్తాల్ నుంచి మామడ వరకు పదకొం డు కిలోమీటర్ల పొడవుతో పైప్‌లైన్ నిర్మించనున్నారు. ఈ హైలెవల్ కాలు వ పూర్తయితే నిర్మల్ మండలంతో పాటు మామడ, లక్ష్మణచాంద, దిలావ ర్‌పూర్, సారంగాపూర్, నర్సాపూర్(జి), సోన్ మండలాల్లో అదనంగా 50 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడుతుంది. కొద్ది రోజుల క్రితం పరిహారంకు సంబంధించిన డబ్బులను కూడా రైతు లకు చెల్లించారు. దీంతో ప్రధాన సమస్య పరిష్కారం అయినప్పటికి కీలక మైన కెనాల్ పనులపైనే నీలినీడలు కమ్ముకుంటుండడం రైతులను ఆందోళనకు గురి చేస్తోందని అంటున్నారు. అనుకున్న గడువులోగా ఈ కెనాల్ నిర్మాణం పూర్తికాక రైతులు అదనపు సాగుకు దూరమయ్యారంటు న్నారు.

దయనీయంగా 28వ నంబర్ ప్యాకేజీ కెనాల్ పరిస్థితి

ముథోల్ నియోజకవర్గంలో 50వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ హైలెవల్ కాలువ కోసం రూ. 486.67 కోట్ల రూపా యలను కేటాయించారు. ఇప్పటి వరకు కేవలం 235 కోట్లను మాత్రమే వ్యయం చేశారు. 48.37 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు అధికా రులు చెబుతున్నారు. ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ కూడా పూర్తికాలేదు. ఇంకా 3025 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందంటున్నారు. ఇప్పటి వ రకు కేవలం 550 ఎకరాల భూమిని సేకరించారు. 2020లోగా ఈ కాలువ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ఇప్పటికి ఆ లక్ష్యం నెరవేరడం లేదు. ఈ పనులు పూర్తి కావాలంటే మరి ఇంకా ఎన్నెళ్లు వేచి చూడాల్సి వస్తుందోనని రైతులు వాపోతున్నారు. అప్పటి ప్రభుత్వ ప్రతిపా దనలు అంచనాలు తలకిందులు కావడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మైనా కనీసం కాలువల పనులను పకడ్బందీగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.

సాగునీరు అందేది ఎప్పుడు !?

28వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందితే నా ఐదు ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. కానీ ఏండ్లు గడుస్తున్నా ఆ పనులు పూర్తి కావడం లేదు. ఈ ప్రభుత్వమైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని కోరుతున్నా.

- గౌతం, రైతు, గ్రామం : చించాల

పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్యాకేజీ నంబర్ 27 కింద చేపడుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. గత దశాబ్దకాలంగా ఈ పనులు నత్తనడకన సాగుతు న్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసి బీడు భూములకు సాగునీరు అందించాలి.

- నార్వడే గంగాధర్ పటేల్, రైతు, గ్రామం : మాడేగాం

అలరించిన సామూహిక నృత్య ప్రదర్శన



సామూహిక నృత్య ప్రదర్శనలు చేపడుతున్న విద్యార్థులు

భైంసా, సెప్టెంబరు 13 : వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరిం చుకొని భైంసా పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాముహిక నృత్య ప్రదర్శనలు అహుతులను విశేషంగా అలరారించాయి. హిందూ ఉత్సవ సమితి మహిషా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో శుక్ర వారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రేయిన్ మార్కెట్ యార్డులో సాముహిక నృత్య ప్రదర్శనలు కొనసాగాయి. అర్థగంట పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, జాతీయ భావాలతో కూడిన గేయాలకు 500 మందికి పైగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణ పరిధితో పాటు వి విధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది నృత్య ప్రదర్శనలు తిలకించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరిని మంత్రముగ్దులను చేసింది. హిం దూ ఉత్సవ సమితి మహిషా అధ్యక్షులు పెండెపు కాశీనాథ్, సాంస్కృతిక విభాగం కన్వీనర్ పురస్తు గోపాల్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



నిర్మల్, సెప్టెంబరు 13 : పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బద్రి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. హెచ్ఐవీ నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుందన్నారు. హెచ్ఐవీ సోకిన వ్యక్తులతో కండోమ్ లేకుండా సెక్స్‌లో పాల్గొనడం ద్వారా హెచ్ఐవీతో సూదులు, సిరంజీలు వాడడం ద్వారా హెచ్ఐవీతో కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా హెచ్ఐవీ సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాప్తి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కోఆర్డినేటర్ ఎల్లేష్, సాక్స్ కోఆర్డినేటర్ సుదర్శన్, టీబీ క్షయ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాస్, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, నర్సయ్య, గంగాధర్, నవీన్, సోమేష్, వంశీ, రాజు, సుధాకర్, చంద్రవాసు రాజేందర్, తదితర అధ్యాప కులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హైడ్రా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే సహించేది లేదు

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్



బాధిత కుటుంబీకులకు చెక్కును అందజేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్

భైంసా, సెప్టెంబరు 13 : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో చెరువుల అక్రమణ ల తొలగింపు ప్రక్రియల్లో హైడ్రా పక్షపాత దోరణి విధానాలను అవలంభిస్తే స హించేది లేదని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ వెల్లడించారు.శుక్రవా రం భైంసాలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడా రు. హైడ్రాకు తమ బీజేపీ పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అక్రమణల తొ లగింపులు, కూల్చివేతల్లో రాజకీయ నేతలు, బడా బాబులను వదిలి పెట్టి పేదల కు అన్యాయం చేస్తే ఉరుకోబోమని పెర్కొన్నారు.చెరువుల అక్రమణలకు పాల్పడి న వారు ఎంతటి వారైన ఉపేక్షించకుండా తొలగింపులు చేపట్టాలని డిమాండ్ చే శారు. ఇదే క్రమంలో తొలగింపుల బారిన పడ్డ పేదలకు పరిహారం అందించి ఆ దుకోవాలన్నారు. సంబంధిత ప్రక్రియలో హైడ్రా ప్రభుత్వ ఒత్తిడితో కక్ష్యపూరిత విధానాలను అవలంబించినా, పక్షపాతంగా వ్యవహరించినా బీజేపీ ఆధ్వర్యంలో పోరుబాట చేపడుతామన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాల యాపనకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందివ్వాలని డి మాండ్ చేశారు. ఇది వరకటి బీఆర్ఎస్ సర్కార్ అర్హులకు రేషన్‌కార్డులను అందిం చే విషయంలో మొండిచేయి చూపిందని ఆరోపించారు. రేషన్‌కార్డుదారులందరికి కేంద్రం బియ్యం అందించేందుకు సుముఖంగా ఉందన్నారు. అంతకు ముందు ఈ నెల అరంభంలో కురిసిన భారీ వర్షాల మూలంగా విద్యుదాఘాతం బారిన పడి మృతి చెందిన భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామానికి చెందిన బోజరామ్ కుటుంబీకులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 5 లక్షల అర్థిక సహాయపు చె క్కును ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ బాధిత కుటుబీకులకు అందచేశారు. ఇందులో భైంసా మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, బీజేపీ ప్రతినిధులు సోలంకే భీంరావ్ పాటి ల్, గణేష్ జాదవ్, తాలోడ్ శ్రీనివాస్ , భైంసా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌తో పా టు పలువురు పాల్గొన్నారు.

పెంబిలో ప్రభుత్వ భూమి స్వాధీనం



ప్రభుత్వ భూమి హద్దులు చూపుతున్న అధికారులు

పెంబి, సెప్టెంబరు 13 : మండల కేంద్రంలోని నారాయణ బిలుకు దగ్గర ఉన్న సర్వేనెంబర్ 205, 202 ప్రభుత్వ భూమిని సర్వే చేసి అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం అధి కారులు సర్వేచేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ మాట్లా డుతూ... పెంబిలోని నారాయణ బిలుకు సమీపంలో సర్వేనెంబర్ 205లో 6 ఎకరాల 30 గుంటలు, 202 సర్వే నెంబర్‌లో 1 ఎకరం 12 గుంటలు ప్రభుత్వ భూమి ఉందని, భూమిని సర్వే చేసి హద్దులు, బోర్డు పెట్టినట్లు తెలిపారు. గ్రామ వీడీసీ, నాయకుల సమక్షంలో పంచనామా నిర్వహించామన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, సర్వేయర్‌లు కిషన్, శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మణ్, ఆర్ఐ శ్రావణ్, వీడీసీ అధ్యక్షుడు పుప్పాల నర్సయ్య, తాజా మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్ల స్వప్నిల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సల్ల రామేశ్వర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు రాజలింగు, మోహన్‌రెడ్డి, తులా శంకర్, కుర్మ రాజేందర్, కృష్ణారెడ్డి, గోవింద్, చింతకింది రాజేందర్, తది తరులున్నారు.

నిమజ్జన శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వర్ రెడ్డి



ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 13 : గణేష్ నిమజ్జనం శోభాయాత్ర శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మహేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు, యువకులు విజయవంతమయ్యేందుకు సహకరించాలన్నారు. నిమజ్జనం కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, అధికారులు, పోలీసులు తదితర శాఖల అధికారులు, సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకసాగర్ చెరువును సందర్శించిన ఎమ్మెల్యే

నిర్మల్, సెప్టెంబరు 13 : నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించే బంగల్‌పేట్‌లోని వినాయక సాగర్ చెరువును శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సందర్శించారు. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, అధికారులు ఆయన వెంట ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నిర్మల్, సెప్టెంబరు 13 : జిల్లాకేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన పర్యావరణ మట్టి గణపతి నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభ మైంది. అంతకుముందు నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళకు చెందిన ప్రత్యేక చంద మేల కళాకారుల బృందం ముందుకు సాగగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గణపయ్య శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. కేరళకు చెందిన చందమేల డప్పు వాయిద్యాలను తిలకించేందుకు జిల్లా కేంద్రం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు తరలివచ్చారు.

సంక్షిప్త సమాచారం

క్రీడాకారులకు సన్మానం



సన్మానిస్తున్న క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 13 : జాతీయ స్థాయి ఉషూ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం సన్మానించారు. ఈ నెల 21 నుంచి 26 వరకు ఉత్తరా ఖండ్ డెహ్రాడూన్‌లో 33వ సీనియర్ జాతీయ క్రీడల్లో పాల్గొననున్నారు.

కొనసాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు



లక్ష్మణచాందలో సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, సెప్టెంబరు 13 : మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం కనకాపూర్, వడ్యాల్, లక్ష్మణచాంద గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా సభ్యత్వ కన్వీనర్ కమల్, బీజేపీ సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ అడ్వాల రమే ష్, బీజేపీ మండల కన్వీనర్ గోవర్ధన్, సభ్యత్వ కోకన్వీనర్లు చందురెడ్డి, రంజిత్, శ్రీధర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, సుంకు ముత్తన్న, వేణుగౌడ్, లక్ష్మణ్, చిన్నయ్య, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చాక్‌పల్లి గ్రామంలో ఓటరు జాబితా ప్రదర్శన

నర్సాపూర్(జి), సెప్టెంబరు 13 : ఓటరు జాబితా వివరాలను సరిచూసుకోవాలని నర్సాపూర్(జి) మండలంలోని చాక్‌పల్లి గ్రామ కార్యదర్శి నరేష్ కుమార్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అధికారుల ఆదేశాల మేరకు ఆ గ్రామంలోని అన్ని వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితా లిస్టును శుక్రవారం ఉదయం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. ఓటర్ల లిస్టులోని వివరాలను సరిచూసుకోవాలని కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్ పటేల్, లక్ష్మణ్ పటేల్, కలీం, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

సోన్ రూరల్, సెప్టెంబరు 13 : జిల్లా సోన్ మండలం గంజాల్ టోల్‌ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. వాహనం శరీరం పైనుండి వెళ్లడంతో పూర్తిగా శరీరమంతా నుజ్జు నుజ్జు అయ్యింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై గోపి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


సాయినగర్‌లో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

భైంసాలో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన

భైంసా, సెప్టెంబరు13: పట్టణంలోని సాయినగర్ కాలనీ పరిధిలో శుక్రవారం సాముహిక కుంకుమార్చన ఘనంగా జరిగింది. వినాయక చవితి వేడుకలలో భాగంగా కాలనీ పరిధిలోని గణేష్ మండలి వద్ద వేద పండితులు రాజశేఖర్ జోషి చేతుల మీదుగా కుంకుమార్చన జరిగింది. ఇందులో కాలనీలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో సాముహికంగా కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

జూనియర్లతో సీనియర్లు స్నేహపూర్వకంగా మెలగాలి

● డీఐఈవో రవీందర్‌కుమార్ ● ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఆదిలాబాద్, సెప్టెంబరు13: కళాశాలకు వచ్చే జూనియర్లతో సీనియర్లు సక్రమంగా ఉంటూ చదువుల్లో రాణించేలా ప్రోత్సహించాలని డీఐఈవో రవీందర్ కుమార్ అన్నారు. శుక్రవారం బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంటర్‌ఎంతో కీలకమని, ఇక్కడి నుంచే జీవితం ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసమే ఎమ్మెల్సీ బరిలోకి : కృష్ణారావు

తానూర్, సెప్టెంబరు13: రాష్ట్రంలో 2లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణే లక్ష్యంగా శాసనమండలి బరిలో నిలువబోతున్నట్లు తెలంగాణ రాష్ట్రకంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తానూర్ మండలంలో పర్యటించారు. సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో సమావేశమయ్యారు. దశాబ్దకాలంగా సీపీఎస్ రద్దు కోసం అవిశ్రాంతంగా పోరాటం చేశామని, అనేక దశల్లో పోరాటం చేసి గ్రాట్యూటీనీ, ఫ్యామిలి పెన్షన్‌ను సాధించుకున్నామని ఆయన అన్నారు. అయితే ఈసారిమండలి బరిలో నిలిచి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. చట్ట సభల వేదికగా సీపీఎస్ రద్దుపై గళం విప్పి పాతపెన్షన్ సాధించి పెడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, నాయకులు లక్ష్మణ్, భూమేష్, నరేష్, విజయ్, శేఖర్, తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు

పిప్పల్‌కోటి హత్యకేసులో పోలీసుల దర్యాప్తు

భీంపూర్, సెప్టెంబరు13: భీంపూర్‌లోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన జనకొండ నారాయణ హత్య కేసులో మహారాష్ట్ర పోలీసులు ఇప్పటికే అదే గ్రామానికి చెందిన వినోద్, దేవన్నలను రిమాండ్‌కు పంపిన విషయం తెలిసిందే. నేరం జరిగిన తీరును తెలుసుకునేందుకు మహారాష్ట్ర మాండ్వీ పోలీసులు శుక్రవారంరాత్రి మళ్లీ పిప్పల్‌కోటి వచ్చారు. సీన్ రీకాంస్ట్రక్షన్ నిర్వహించారు. నారాయణను హత్యచేసిన తన ఇంటి వద్ద దాచిన కత్తి, రక్తపు మరకలు ఉన్న షర్ట్‌ను దేవన్న చూపించగా వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే దేవన్న, వినోద్ కలిసి ఈనేరం చేసినతీరుపే తెలుసుకున్నారు. అనంతరం దేవన్నను వాహనంలో తీసుకుని వెళ్లిపోయారు. మహారాష్ట్రకు చెందిన మరో టీమ్‌అక్కడే ఉండి విచారిస్తుంది. మృతుడి భార్య విజయలక్ష్మీ నుంచి కూడా పోలీసులు వివరాలు రాబడుతున్నారు.



నృత్యాలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

7వ రోజూ వినాయక నిమజ్జనోత్సవం

నేరడిగొండ, సెప్టెంబరు 13: మండలకేంద్రంతో పాటు కోర్టికల్ మాట్లొద్ది గ్రామాలలో శుక్రవారం 7వ రోజూ వినాయక నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పాల్గొని ఆయా గణేష్ మండపాల వద్ద ప్రతిష్ఠించిన వినాయకున్ని ప్రత్యేక పూజలు చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు సంయమానం పాటిస్తూ ఎలాంటి గొడవలకు తావులేకుండా చూడాలన్నారు. గ్రామాలలో మండపాల వద్ద అన్నదానం నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసి వినాయక శోభయాత్ర నిర్వహించారు. పాటల పై నృత్యాలు చేస్తూ సమీపంలో గల వాగులలో నిమజ్జనం చేశారు. ఎమ్మెల్యే వెంట రాథోడ్ సజన్, తిరుమల్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

ఉట్నూర్, సెప్టెంబరు 13: మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను జాతీయ బృందం సభ్యులు సందర్శించి పరిశీలించారు. గత మూడు రోజులుగా గురుకుల మహిళ కళాశాలలో పరిశీలనలు జరుపుతున్నారు. నాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) చైర్‌పర్సన్, వైస్‌చాన్సర్ నెహ్రూ ఉమారాణి, కో ఆర్డినేటర్ డాక్టర్ శివరాంప్రసాద్, కమిటీ సభ్యులు డాక్టర్ హరిత, పిపిటీ ప్రజెంటేషన్, కో ఆర్డినేటర్ ప్రజెంటేషన్, డిపార్మెంట్ వారీగా పీ.పీటీ. ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజెంటేషన్‌కి సంబంధించి కళశాల విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాలు, అధ్యాపక బోధన విధానాల గురించి బృందం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం అందించడంతో సభ్యులు సంతృప్తి చెందారు. నాక్ టీం సభ్యులు వేర్వేరుగా లైబ్రరీ, డిపార్మెంట్‌ల్యాబ్, క్లాస్‌లను, సబ్జెక్టు డిపార్మెంట్‌ను, డిపార్మెంటల్ రిజిస్టర్‌లను పరిశీలించి సంబంధిత సిబ్బందితో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిత, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వండి

● జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి

ఇచ్చోడ, సెప్టెంబరు, 13: ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి కోరారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇచ్చోడ మండలంలోని జున్ని గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతో పాటు మలేరియా, డెంగీ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజారోగ్యానికి ప్రజలు తగు ప్రాధాన్యతనివ్వాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.


జున్నిలో డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ సీఈవో జితేందర్

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ● ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ నేతల అరెస్టు ● హౌస్ అరెస్టులో ఎమ్మెల్యేతో పాటు జోగు రామన్న

నేరడిగొండ, సెప్టెంబరు 13: అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. శుక్రవారం పీఏసీ చైర్మన్ గాంధీ ఇంటి ముట్టడికి వెళ్లే సమావేశం నిర్వహిస్తామని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌తో పాటు తాజా మాజీ ఎంపీపీలు నియోజక వర్గ ముఖ్య నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ అతని అనుచరులు చేరేసిన దాడికి పోలీసులు మద్దతు పలికి దాడిని ఖండించిన మాజీ మంత్రులను అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజాపాలనంటే ప్రజాప్రతినిధులపై దాడులు అరెస్టులా పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ఎమ్మెలేలకే రాష్ట్రంలో రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. హైదరాబాద్‌కి భారీగా ర్యాలీతో వెళ్తున్న తమను ఇలా హౌజ్ అరెస్టు చేయడంసరైంది కాదని లా అండ్‌ఆర్డర్‌కు ఖూని చేశారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తికి భద్రత లేదని ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు పట్టపగలే ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం సీఎం రేవంత్‌రెడ్డి ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. ఇటీవల అసెంబ్లీలో దానం నాగేందర్ బహిరంగంగా దూష పదజాలతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి బదులు అల్లర్లు సృష్టిస్తున్నారని, ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ఇందులో పార్టీ నాయకులు ఉన్నారు.


ఆదిలాబాద్‌లో హౌజ్ అరెస్టు అయిన మాజీ మంత్రి జోగు రామన్న

● ప్రభుత్వ విధానాలు సరైనవి కావు : జోగు రామన్న

ఆదిలాబాద్: తమను అరెస్టులతో ఆపలేరని త్వరలో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నిరసనను వ్యక్తం చేస్తున్న క్రమంలో ముందస్తు అరెస్టులు చేయడంసరైంది కాదన్నారు. కాగా మాజీ మంత్రి జోగురామన్నను శుక్రవారం ఆయన నివాసంలో హౌజ్ అరెస్టు చేశారు. ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా పోలీసులు పహార కాశారు. అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన అనుచరులతో దాడికి పాల్పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరైనవి కాదని, గత పదేళ్లలో ఇటువంటి ఘటనలు ఎన్నడూ చోటు చేసుకోలేదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు తలుచుకుంటే తమను ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రహ్లాద్, రోకండ్ల రమేష్, నారాయణ, గోవర్ధన్, అజీమ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



బోథ్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు


తలమడుగులో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు


నేరడిగొండలో ఎమ్మెల్యే అనిల్‌ను హౌజ్ అరెస్టు చేసిన సీఐ భీమేష్

ఉట్నూర్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అన్నారు.రాజేశ్‌తో పాటు మరో నలుగురు బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేసి ఉట్నూర్ పోలీసు స్టేషన్‌లో ఉంచారన్నారు. ఈ సందర్భంగా ధరణి రాజేశ్ మాట్లాడారు. అరెస్టు అయిన వారిలో మహమ్మద్ ముజీబ్, దూట మహేందర్, కోళ సత్తన్న, కుర్సెంగా భూమన్నలు, తదితరులున్నారు.

నార్నూర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి మీద జరిగిన దాడికి నిరసనగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు హైదరాబాద్‌కు ఉమ్మడి నార్నూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లే ముందు వారిని ముందస్తు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కి తరలించారు. వారిలో సురేష్‌ఆడే సయ్యద్ కాశీం బాబాఖాన్, ఫిరోజ్, గాదిగూడ మండలం యోగేశ్ భారత్‌బాబు జైవంత, తదితరులున్నారు.

ఇంద్రవెల్లి: మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు డోంగ్రే మారుతి పటేల్ మాట్లాడారు. అరెస్టు చేసిన వారిలో పార్టీ మండల కో ఆర్డినేటర్ షేక్ సూఫీయన్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అంజద్ తదితరులు ఉన్నారు.

తలమడుగు: అక్రమ అరెస్టులతో భయపడేది లేదని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అరెస్టయిన వారిలో కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, పిడుగు అభిరామ్‌రెడ్డి, ఆసం రవి, మాజీ ఎంపీపీ దేవన్న, తదితరులున్నారు.

బోథ్: పాడి కౌషిక్‌రెడ్డికి మద్దతుగా హైదరాబాద్ తరలివెళ్లారు అన్న ముందస్తు సమాచారంతో బోథ్ పోలీసులు మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. ఉదయం నుంచే బీఆర్ఎస్ నాయకులు ఇండ్లకు చేరుకుని హౌస్ అరెస్టులు చేయడంతో పాటు కొందరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

రైతు భరోసా కోసం ఎదురుచూపులు

భోథ్, సెప్టెంబరు 13 : వానాకాలం పంట కాలం ముగుస్తుండగా.. రబీ పంటలు వేసేందుకు రైతులు ఎదురు చూసే కాలం సమీపిస్తున్న రైతులకు మాత్రం రైతు భరోసా సహాయం అందకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగేపు బొర్రన్న వాపోయారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో లక్షకు పైగా మంది రైతులు భరోసా కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రెతు భరోసా సహాయం రాకపోవడంతో పంట పెట్టు బడులు పెట్టేందుకు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ముసుగు రాజేశ్వర్, మల్లన్న, మూతిరాం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

ఆదిలాబాద్, సెప్టెంబరు 13: విద్యార్థులు, యువకులు మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని సిస్టర్ పద్మ, సిస్టర్ లలిత అన్నారు. శుక్రవారం జిలా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో బ్రహ్మకుమారి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మొహమ్మద్ అష్రఫ్, డాక్టర్ అరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ జగ్రాం అంతర్వేది, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు హాని కలిగిస్తే కఠిన శిక్షలు'

ఆదిలాబాద్, సెప్టెంబరు 13: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు హాని కలిగిస్తే శిక్షలు కఠినంగా ఉంటాయని, సంరక్షణ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య సూచించారు. ఆదిలాబాద్‌లోని భవిత కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగుల రక్షణ కోసం అందుబాటులో ఉన్న చట్టాలు, వాటి పని తీరు గురించి అవగాహన కల్పించారు. డీఈవో ప్రణీత, దివ్యాంగ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్: డీసెబుల్ వారి కోసం ప్రత్యేక చట్టాలున్న వాటి గురించి తెలియక ఇబ్బందులు పడుతున్నారని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య అన్నారు. శుక్రవారం భవిత విలీన విద్య వనరుల కేంద్రంలో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సునిర్వహించారు. డీఈఓ ప్రణితతో పాటు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్రానికి వచ్చిన వారికి విద్యార్థులు సైన్ లాంగ్వేజ్‌లో స్వాగతం పలుకుతు వారిని పరిచయం చేసుకున్నారు. అనంతరం డీఎల్ఎస్ఏ కార్యదర్శి విద్యార్థులకు బిస్కెట్లు, చాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగుల సంఘం నాయకులు పలు సమస్యల పై వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి మాట్లాడారు.

తలమడుగులో ఓటరు జాబితా విడుదల

తలమడుగు, సెప్టెంబరు 13: గ్రామ పంచాయితీ ఓటరు జాబితాను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ తహసీల్దార్ రాజమోహన్‌లు ఓటరు జాబితా ముసాయిదాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయితీలో ఓటరు జాబితా ముసాయిదాను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఓటరు జాబితాలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే చేయాలని సూచించారు. ఈనెల 18న వరకు అవకాశం ఉంటే చేయాలని సూచించారు. ఈనెల 18న వరకు అవ కాశం ఉందన్నారు. అనంతరం నోటీసు బోర్డుపై ఓటరు జాబితా లిస్టును అతికించారు. ఇందులో ఎంపీవో సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, కిరణ్‌కుమార్,చ మాజీ ఎంపీపీ దేవన్న, అభిరామ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం

భోథ్, సెప్టెంబరు 13 : 2024 సంవత్సరానికి సంబంధించిన వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధమైంది. అధికారుల ఆదేశం మేరకు అన్ని గ్రామ పంచాయితీలలో శుక్రవారం ఓటరు జాబితాను ప్రదర్శించారు. అందులో భాగంగానే బోథ్ ఈవో అంజయ్య నోటీసు బోర్డు వద్ద జాబితా అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

పెంబి, సెప్టెంబరు 13 : హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకులను పెంబి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా శాంతియుత నిరసనలను అడ్డుకుంటూ అక్రమ అరెస్టులు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్ల నరేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఆర్గుల శేఖర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గాండ్ల శంకర్, సుతారి మహేందర్, కే. విలాస్, రమేష్, నానేష్, సొన్న రాజేందర్, తదితరులు ఉన్నారు.

నేతల అరెస్టులు సరికాదు : తాళ్లపల్లి

ఖానాపూర్, సెప్టెంబరు 13 : బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ గంగన్న అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నేతలు అంతా హైదరాబాద్‌కు తరలిరావాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖానాపూర్‌లో తమను తెల్లవారు జామునే పోలీసులు అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజా పాలన పేరిట రౌడీ పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి చేస్తునప్పటికీ పోలీసులు అక్కడే ఉండి అధికార పార్టీ నాయకుల కనుసైగల మేరకు నడుచుకోవడం అత్యంత దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వ్యవహరిస్తున్న తీరుపై మరో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ, మాజీ జడ్పీటీసీ రాథోడ్ రాము నాయక్, రైతు బంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, పుప్పాల గజేందర్, కారింగుల సుమన్, తదితరులున్నారు.

నేటి చిన్నారులు.. రేపటి మానవ వనరులు

లక్ష్మణచాంద, సెప్టెంబరు 13 : నేటి చిన్నారులంతా రేపటి (భవిష్యత్) మానవ వనరులని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పసుపుల భాగ్యవతి శుక్రవారం అన్నారు. మండలంలోని మునిపెల్లి, పార్‌పెల్లి, చామన్‌పెల్లి, వడ్యాల్, కనకాపూర్, బాబాపూర్, మల్లాపూర్, లక్ష్మణచాంద, మాచాపూర్, పొట్టపెల్లి (బి), రాచాపూర్, పొట్టపెల్లి(కె), పార్‌పెల్లి, పీచర, ధర్మారం, నర్సాపూర్(డబ్ల్యూ), తదితర గ్రామాల్లో పోషణమాసంలో భాగంగా ఇంటింటా పోషణ సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోషకులు, గర్భిణీలు, బాలింతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. పోషకాలు సమృద్ధిగా లభించే వివిధ రకాల పదార్థాలు, ఆకు కూరలు, కూరగాయల గురించి వివరించారు. చిన్నారులకు పోషకాహారం అందించే విషయంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోషకాహారం స్వీకరించిన చిన్నారులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ విద్య, విద్యేతర కార్యక్రమాల్లో చురుకుగా ఉంటారని తద్వారా భవిష్యత్‌లో మంచి మానవ వనరులుగా అభివృద్ధి చెంది కుటుంబంతో పాటు మన దేశాభివృద్ధికి పాటుపడతారని వివరించారు. అందుకు సంబంధించి చిన్నారులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని చిన్నారులతో పాటు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పోషకులు పాల్గొన్నారు.

గేదెను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

నర్సాపూర్(జి), సెప్టెంబరు 13 : మండలంలోని నసీరాబాద్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో నసీరాబాద్ గ్రామానికి చెందిన బడగరి మల్లేష్‌కి చెందని ఒక బర్రెను గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకుపోయారు. తన బర్రెను బర్రెల కొట్టంలో నుండి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకొని వెళ్లారని శుక్రవారం బాధితుడు నర్సాపూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్సై హన్మండ్లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనోత్సవ వేడుకలు

● పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించిన జిల్లా ఎస్పీ ● బందోబస్తును పర్యవేక్షించిన జానకి ● ముథోల్‌లో గట్టి బందోబస్తు

ముథోల్ రూరల్, సెప్టెంబరు 13 : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని చించాల, చింతకుంట తండా, ఎడ్‌బిడ్, రాంటెక్, బ్రహ్మన్‌గాం, తదితర గ్రామాల్లో శుక్రవారం గణనాథుల నిమజ్జనోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏడు రోజులపాటు వివిధ మండపాల్లో భక్తి శ్రద్ధలతో బొజ్జ గణపయ్యలను పూజించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గణనాథులను ప్రతిష్ఠించి గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. ముథోల్‌లో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల నేతృత్వంలో భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ ముథోల్‌లోని రాం మందిర్‌లో గల సర్వజనిక్ గణేష్ మండలి వద్ద పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ముథోల్‌లోని గణనాథుల శోభాయాత్ర వెళ్లే మార్గాలను పరిశీలించి ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ మల్లేష్, ఎస్సై సాయికిరణ్‌లకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహా, సూచనలను ఇచ్చారు. గణనాథుల నిమజ్జనోత్సవం సందర్భ ంగా భక్తులు, ప్రజలు భక్తి గీతాలు ఆలపిస్తూ కోలాటలు నిర్వహిస్తూ భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు.

లడ్డు వేలం పాట...

మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో గణేష్ లడ్డు వేలం పాట నిర్వహించారు. అలాగే భక్తులు లడ్డు దక్కించుకునేందుకు వేలం పాటలో పోటాపోటీగా పాల్గొన్నారు. ముథోల్ బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న ముదిరాజ్ గణేష్ వద్ద లడ్డు వేలం పాటలో రూ. 30 వేలకు దక్కించుకున్నారు.


ముథోల్‌లో సార్వజనిక్ గణేష్‌కు పూజలు చేస్తున్న జిల్లా ఎస్పీ

గట్టి పోలీసు బందోబస్తు...

నిమజ్జనోత్సవం సందర్భంగా ముథోల్‌లో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల నేతృత్వంలో, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో 10 మంది ఎస్సైలు, 8 మంది సీఐలు, 200ల మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. ముథోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో గణనాథుల నిమజ్జనోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొన్ని గణనాథులను స్థానిక చెరువుల వద్ద నిమజ్జం చేయగా ముథోల్‌తో పాటు మరికొన్ని గ్రామాల్లో నిమజ్జనోత్సవం ర్యాలీ కొనసాగుతుంది.


ముథోల్‌లో బందోబస్తు పర్యవేక్షిస్తున్న ఎస్పీ


ముథోల్‌లోని చెరువులో గణపతిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ



ఖానాపూర్, సెప్టెంబరు 13 : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులను శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగా నర్సయ్యల ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకునేలా జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని ఎమ్మెల్యే నాయ కులకు సూచించారు. అంతకుముందు సుర్జాపూర్‌లో మహాలక్ష్మి పథకంలో భాగంగా సిలిండర్ల రాయితీ పత్రాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఇటీవల భారీ వరద లకు దెబ్బతిన్న రెంకోని వాగును పరిశీలించారు. ఈ వేర్వేరు కార్య క్రమాల్లో మున్సిపల్ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, నాయకులు లక్ష్మీపతి గౌడ్, రాం భీమన్న, పరిమి సురేష్, శేషాద్రి, నహీం, జూని కుమార్, నడిమట్ల సురేష్, తోట భీమేష్, పద్మావతి నగర్ యూత్ అధ్యక్షులు రాం అన్వేష్, రాజ్ కుమార్, తదితరులున్నారు.

'ఫ్రై డే - డ్రై డే'ను క్రమం తప్పకుండా నిర్వహించండి

లక్ష్మణచాంద, సెప్టెంబరు 13 : ప్రతి 'ఫ్రై డే - డ్రై డే'ను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపీడీవో రాధారాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీజనల్ వ్యాధుల గురించి భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఎంపీడీవో రాధా రాథోడ్, వైద్యాధికారి ప్రత్యూష మాట్లాడుతూ... పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది సమన్వయంతో ప్రతి ఇంటిలో డ్రైడే నిర్వహించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో ప్రమీల, ఎంపీవో అజీజ్ ఖాన్, వరల్డ్ విజయ్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ బ్రహ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

సోన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు


సోన్ రూరల్, సెప్టెంబరు 13 : మండలంలోని సోన్, సంగంపేట్, కూచన్‌పెల్లి గ్రామాల్లో శుక్రవారం మండల బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు రాచకొండ సాగర్ పాల్గొన్నారు.


దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

భోసిలో మార్మోగుతున్న వినాయక నామస్మరణ


అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

తానూర్, సెప్టెంబరు 13 : మండలంలోని భోసి గ్రామంలో గల వరసిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లి విరిసింది. గ్రామంలో ఎటు చూసిన పండుగ వాతావరణం నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి అంతేకాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు సుమారు లక్ష వరకు భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల చేతుల మీదుగా సంతాన ఫలాలను అందజేశారు. సంతాన ఫలం కోసం వచ్చిన భక్తులు తమ కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టారు. దీంతో ప్రతీరోజు హారతి, స్వామి వారికి అభిషేకం ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బుసి మురళి తెలిపారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు లడ్డు ప్రసాదం, అన్నదానం, మంచి నీటి వసతి కల్పిస్తున్నామని తెలిపారు.





● ఉట్నూర్ మండలకేంద్రంలో నిర్వహించిన రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు (ఫైల్)



● పత్తి పంటలో దౌర కొడుతున్న రైతులు

రైతు భరోసా.. ఇంకెప్పుడు?

- జిల్లాలో లక్షా 63వేల 359 మంది రైతుల ఎదురుచూపు
- రైతుల సంక్షేమం కోసం పంటల సాగుకు పెట్టుబడి సహాయం
- ఉట్నూర్ రైతు అభిప్రాయ సేకరణకు రెండు నెలలు పూర్తి
- వానాకాలం సీజన్ ముగుస్తున్నా.. అందని 'సర్కారు' సహాయం
- ఇంకా విధివిధానాలు ఖరారు కాలేదంటున్న సంబంధిత అధికారులు
- మరో పక్షం రోజుల్లో యాసంగి సీజన్
- కాంగ్రెస్ ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని యాసంగి, వానాకాలం సీజన్‌లలో రెండు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం అందించింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు భరోసా పేరిట ఎకరాన రూ.15వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చి పది మాసాలు గడుస్తున్నా.. రైతు భరోసాపై ఊసెత్తడమే లేదు. వానాకాలం సీజన్ ప్రారంభమై మూడు మాసాలు గడిచిపోతున్నా.. పెట్టుబడి సహాయాన్ని ఇంకెప్పుడు అందిస్తారోనని అన్నదాతలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల వరకు రుణమాఫీని మూడు విడతల్లో చేపట్టినా.. పూర్తిస్థాయిలో అమలుకాక పోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. ఇప్పటికీ రైతుబంధు, రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తునే ఉన్నారు. పూర్తిస్థాయి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ఇంకా పరిష్కారానికి నోచుకోవడం లేదు. మరో పక్షం రోజుల్లోనే వానాకాలం సీజన్ ముగిసిపోయి యాసంగి సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దీంతో వానాకాలం పంటల సాగుకు సంబంధించిన పెట్టుబడి సహాయం వస్తుందో? రాదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో లక్షా 63వేల 359 మంది రైతులకు గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం కింద పెట్టుబడి సహాయం అందింది. ఇందుకు గాను రూ.287కోట్ల 28లక్షల 51వేల 984 నిధులు అవసరమని అధికారులు గుర్తించారు. అయితే ఇప్పటి వరకు రైతు భరోసాకు సంబంధించిన విధి విధానాలు ఖరారు కాలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ యేడు కురిసిన అధిక వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో అన్నదాతలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ప్రభుత్వం పెట్టుబడి సహాయాన్ని అందిస్తే కొంత మేరకైనా ఆసరాగా ఉంటుందని అన్నదాతలు అభిప్రాయపడుతున్నారు.

రైతుభరోసాపై అనుమానాలు!!

జిల్లాలో వానాకాలం పంటల సీజన్ ముగుస్తున్న ఇంకా పెట్టుబడి సహాయం అందడం లేదని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేసినా.. బ్యాంక్ అప్పులకే సరిపోయిందంటూ వాపోతున్నారు. అప్పునప్పు చేసి పంటలను సాగు చేసినా.. పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూడాల్సి వస్తుందని చెబుతున్నారు. రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్నా.. పెట్టుబడి సహాయం అక్కరకు రాకుండానే పోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. వానాకాలం సీజన్‌కు సంబంధించిన పెట్టుబడి సహాయాన్ని జూన్ మాసంలోనే అందిస్తే విత్తనాలు ఎరువులు, ఇతర ఖర్చులకు ఉపయోగపడేవని రైతులు చెబుతున్నారు. ముందస్తుగా పెట్టుబడి సహాయాన్ని అందిస్తే పంటల సాగు సకాలంలో పూర్తయి దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సమయానికి చేతిలో చిల్లిగవ్వ లేక చిన్న, సన్నకారు రైతులు పంటల సాగును ఆలస్యం చేయడంతో అదును దాటిపోయి దిగుబడులపై ప్రభావం పడుతోందని పేర్కొంటున్నారు. ఈ సారి రుణమాఫీ కావడంతోనే పెట్టుబడి సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ఆలస్యం చేస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సీజన్ ముగిసిపోవడంతో అసలు పెట్టుబడి సహాయాన్ని అందిస్తుందో? లేదో? అర్థంకాని పరిస్థితులు ఉన్నాయని రైతులు చెబుతున్నారు. ఇచ్చేదేదో సమయానికి అందిస్తే అప్పులభారం తప్పేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కాలయాపన ఎందుకో?!

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకానికి స్వల్ప మార్పులు చేర్పులు చేసేందుకు జిల్లాల వారీగా రైతు అభిప్రాయ సేకరణను చేపట్టింది. జూలై 11న ఉట్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన రైతుఅభిప్రాయ సేకరణకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో పాటు మరో ముగ్గురు మంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి తరలివచ్చిన రైతులు తమ అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే రైతు భరోసా పేరిట ఎకరాన రూ.15వేల పెట్టుబడి సహాయాన్ని అందిస్తామని మంత్రులు భరోసానిచ్చారు. అయితే ఉట్నూర్‌లో రైతు అభిప్రాయ సేకరణను చేపట్టి రెండు మాసాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఊసెత్తక పోవడం గందరగోళ పరిస్థితులకు దారి తీస్తోంది. రైతుభరోసా అమలులో ప్రభుత్వం జాప్యం చేయడంపై పలురకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెట్టుబడి సహాయం పెంపు విషయం ఏమో కానీ, అసలుకే మోసం వచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమయానికి ప్రభుత్వ సహాయం అందక పోవడంతో రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి మరీ పంటలను సాగు చేస్తున్నారు. మళ్లీ వడ్డీ వ్యాపారుల వద్దకు పరుగులు తీస్తూ.. అధిక వడ్డీలకైనా అప్పులు చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో బంగారు నగలను కుదవ పెట్టి మరి పెట్టుబడి సహాయాన్ని సమకూర్చుకుంటున్నారు. అధిక వడ్డీలకైనా.. అప్పులు చేసి మరీ పంటలను సాగు చేస్తున్నారు. అయితే అధిక వర్షాలతో నష్టం వాటిల్లడంతో రైతులు మరింత ఆవేదనకు గురవుతున్నారు.



పెట్టుబడి సహాయాన్ని అందించాలి

: కూనారపు శంకరయ్య, రైతు, తాంసి(కె), భీంపూర్ మండలం



పంటల సాగుకు అందించే పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలి. గత ప్రభుత్వ హయాంలో కొంత వెనుకా ముందు అయిన పెట్టుబడి సహాయం అందేది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సహాయం రావడం లేదు. ఎప్పుడు ఇస్తారో అర్థం కావడం లేదు. రైతుల బాధలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే పెట్టుబడి సహాయాన్ని అందిస్తే బాగుంటుంది. అధికారులను అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదు.

ప్రభుత్వ ఆదేశాలు రాగానే అందిస్తాం

: శివకుమార్, ఏవో, ఆదిలాబాద్

రైతుభరోసా అమలు పై ప్రభుత్వ ఆదేశాలు రాగానే అందజేస్తాం. అర్హులైన రైతుల వివరాలను సేకరించి సిద్ధం చేశాం. గతంలో ఇచ్చిన రైతుబంధు పథకంలో కొన్ని మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం రుణమాఫీ పై సర్వే చేపట్టి రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరిస్తున్నాం. అర్హులైన రైతులందరికీ రుణమాఫీతో పాటు రైతుభరోసా అందే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఏఈ

బోథ్, సెప్టెంబరు 13: మండలంలో 33కేవీ నేరడిగొండ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా జరుగుతుందని ఏఈ వెంకటేష్ తెలిపారు. దీని మరమ్మతుల వల్ల బోథ్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

ఆదిలాబాద్, సెప్టెంబరు 13: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, కళాశాల టీఎస్‌కేసీ, ప్లేస్‌మెంట్ సెల్, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఊహించిన దాని కన్న నాలుగింతలు స్పందన లభించింది. డిగ్రీ, బీటెక్ అర్హత కలిగిన 380 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సీనియర్ మేనేజర్ సి.వినయ్ తొలిదశ రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. 62మందిని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు, 18 మందిని ఎస్ బ్యాంకుకు ఎంపిక చేశారు.

'15 లోగా కొత్త మీటర్ కనెక్షన్ కోసం దరఖాస్తులు'

బోథ్, సెప్టెంబరు 13 : కొత్త మీటర్ కోసం గృహ వినియోగదారులు ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ తెలిపారు. 500 వాట్స్ విద్యుత్ వినియోగదారులకు రూ.938, 250 వాట్స్‌కి రూ.818 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ.818లకు మీటరు బిగించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నూతనంగా మీటరు కావాల్సిన వారు వినియోగించుకోవాలని సూచించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఉట్నూర్, సెప్టెంబరు 13: ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కల పెంపకంతోని పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని హస్నాపూర్ ప్రధానోపాధ్యాయులు మంగులాల్, డిప్యూటీ వార్డెన్ చౌహాన్ నెహ్రూలు అన్నారు. శుక్రవారం హస్నాపూర్‌లోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రకృతిని ప్రేమించడం ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. దీనిలో ఉపాధ్యాయులు రజనికాంత్, శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద హైమస్ట్ లైట్లు ఏర్పాటు చేయండి'

బోథ్, సెప్టెంబరు 13: 44వ జాతీయ రహదారి పక్కనే ఉన్న బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద విద్యుత్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే బోథ్ గ్రామ పంచాయితీ నుంచి హైమస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని ఈవో అంజయ్యకు శుక్రవారం వినతిపత్రం అందించారు. రాత్రివేళల్లో నిర్మల్ ఆదిలాబాద్ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బోథ్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రాజు యాదవ్, మైనారిటీ నాయకులు షేక్‌అబూద్ పేర్కొన్నారు. రాత్రి అటవీప్రాంతంలో నుంచి వన్య ప్రాణాలు వచ్చే ఆస్కారం ఉందని పేర్కొనగా.. ఈవో చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డ నారాయణ, షేక్‌మహ్మద్ అబ్దుల్ రజాక్, రహీముద్దీన్, రాయిపెల్లి మధుకర్, తదితరులున్నారు.



నిమజ్జన శోభాయాత్ర వెళ్లే మార్గాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ



పెన్‌గంగా వద్ద అధికారులతో మాట్లాడుతూ..

నిమజ్జనోత్సవాలకు యంత్రాంగం చర్యలు

● జిల్లా కలెక్టర్ రాజర్షిషా ● వినాయక ప్రతిమల శోభాయాత్ర రూట్‌మ్యాప్‌ను ఎస్పీ గౌస్‌ఆలంతో కలిసి పరిశీలన

ఆదిలాబాద్, సెప్టెంబరు 13: వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం ఎస్పీ గౌస్‌ఆలంతో పాటు ఆయా శాఖల అధికారులతో కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. వినాయక శోభయాత్ర నిర్వహించే రూట్ మ్యాప్‌తో పాటు చాందా(టి) చెరువును పరిశీలించి అధికారులకు సూచించారు. 7,9,11 రోజుల్లో అధికంగా వినాయకుల నిమజ్జనాలు జరుగుతున్న నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ ఆయా శాఖలకు బాధ్యతలను అప్పగించారు. ఖానాపూర్‌లో మసీదు కమిటీ సభ్యులతో మాట్లాడారు. అనంతరం అక్కడి వీర హనుమాన్ ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందన్నారు. 7, 9, 11వ రోజు అధికంగా నిమజ్జనాలున్నాయని ఆ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి రెవెన్యూ, పోలీసు అధికారులకు షిఫ్టుల వారీగా విధులు కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం ఎస్పీ గౌస్‌ఆలం మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టిబందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూట్ మ్యాప్ ఆధారంగా గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకశ్రద్ధ వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ, ఆర్డీవో వినోద్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్, ఎంపీఐ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ సురేష్ కుమార్, సీఐలు సునీల్, కమలా కర్‌రావు, ప్రణయ్‌కుమార్, తదితరులున్నారు.

● గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

జైనథ్ రూరల్: జిల్లాలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఈనెల 7న కొలువుదీరిన గణనాథుల నిమజ్జనాన్ని ఆయా గ్రామాలలో గల చెరువులు, నదుల వద్ద నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. శుక్రవారం నిమజ్జన స్థలం అయిన జైనథ్ మండలంలోని డొల్లార సరిహద్దున గల పెన్‌గంగా నది వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 17న జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ నుంచి గణేష్ విగ్రహాలు భారీగా రానున్న నేపథ్యంలో అన్ని సౌకర్యాలను కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, జైనథ్ రూరల్ సీఐ సాయినాథ్, జైనథ్ మండల తహసీల్దార్ శ్యాంసుందర్, ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌లతో ఆపటు నీటి పారుదల శాఖ అధికారు లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీపై రైతులెవరూ ఆందోళన చెందవద్దు

● తలమడుగులో రైతులతో మాట్లాడిన కలెక్టర్ రాజర్షిషా ● పాఠశాలలో అసంపూర్తి పనులపై ఫిర్యాదు చేసిన గ్రామస్థులు

తలమడుగు, సెప్టెంబరు 13: ప్రభుత్వం చేపడుతున్న రెండు లక్షల రుణమాఫీపై రైతులెవరూ ఆందోళన చెందవద్దని రుణమాఫీ కాని రైతుల కోసం వ్యవసాయ అధికారులతో సర్వే చేస్తున్నామని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన కలెక్టర్‌కు తలమడుగు గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న రుణమాఫీలో సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రూ.లక్షపైన ఉన్న రైతులకు కూడా రూ.2 లక్షలపైన ఉన్న రైతులకు కూడా రుణమాఫీ జరగడం లేదని వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతులు కలెక్టర్‌కు విన్నవించగా.. ఆన్‌లైన్ మిస్టేక్ వల్ల కొన్ని బ్యాంకు అధికారుల తప్పుడు సమాచారంతో రైతులకు రుణమాఫీ డబ్బులు జమ కాలేదని వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి, రుణమాఫీ జరిగే విధంగా చేపడతామన్నారు. ఈ విధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల అదనపు గదులు, ప్రహరీ త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కలెక్టర్‌కు విన్నవించారు. అదేవిధంగా మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి డోర్లి రోడ్డు వరకు అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, గ్రామస్థులు కలెక్టర్‌కు విన్నవించారు. ఇందులో జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి, , ఆర్డీవో వినోద్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామ పెద్దలు తాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నల్ల పద్మకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దేవన్న, ఏలుగు ఆనంద్, మాజీ ఎంపీటీసీ చంటి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

● సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

తలమడుగు: సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ రాజర్షిషా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి నూతనంగా మరమ్మతులు చేపట్టి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో జేసీ శ్యామలదేవి, ఆర్డీవో, వినోద్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, ఆర్ఐ రోహిదాస్, ఐకేపీ ఏపీఎం స్వామి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ కార్యక్రమంలో ప్రతిష్ఠించిన మహా వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఉదయం అరెస్టు అయిన బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్



సాయంత్రం కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న బాదన్ గంగన్న

ఉదయం వేళ ఒక పార్టీలో నిరసన.. సాయంత్రం మరో పార్టీ కండువా!

రాజకీయాల్లో.. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదంటారు. పై చిత్రాలు చూస్తే నిజమేనేమో అనిపిస్తుంది. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతల అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదిలాబాద్‌లో శుక్రవారం చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాదన్ గంగన్న.. ఇదే రోజు సాయంత్రం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ ఘటనతో రాజకీయాల్లో ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ఉంటారో? తెలియని పరిస్థితి ఉందని పలువురు అనుకోవడం చర్చనీయాంశంగా మారింది.

(- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్)



సీతారం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బలహీన వర్గాల కోసం ఎనలేని పోరాటం

ఆదిలాబాద్, సెప్టెంబరు 13: రాజకీయ శిఖరం సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాంను దేశ రాజకీయాలు, ప్రజానీకం కోల్పోయిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తొడంభీంరావ్ అన్నారు. శుక్రవారం సుందరయ్య భవనంలో ఏచూరి సీతారాం సంతాప సభను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తొడసం భీంరావ్ మాట్లాడుతూ ఏచూరి రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో మంచి గుర్తింపు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, నాయకులు బండి దత్తాత్రి, లంక రాఘవులు, లంక జమున, మంజుల, కిరణ్, ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.